JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 289 08 సోమవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# లీడర్ కోసమే దొంగతనం

జనసైన్యం సిటి

దోపిడీల కోసం వ్యవస్థను క్రియేట్ చేసిన గోల్డ్ థీఫ్. సుబోధ్ సింగ్ లక్ష్యాలు అంతుచిక్కకుండా ఉన్నాయి. భారీగా డబ్బు సంపాదించాలి... రాజకీయాల్లో చేరాలన్న లక్ష్యంతో పావులు. కదుపుతున్నట్టుగా తెలుస్తోంది. పలు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ సుబోధ్ సింగ్ ఎంచుకున్న మార్గం అత్యంత విచిత్రంగా ఉందనే చెప్పాలి. కోల్ కత్తాకు వెళ్లిన తరువాత దోపిడీలు. చేయాలని నిర్ణయించుకున్న సుబోధ్ సింగ్.ఇందుకు సంబంధించిన నెట్ వర్క్ ను ఏర్పాటు. చేసుకున్నాడు. అయితే తన టార్గెట్ గా మాత్రం.బ్యాంకులు, గోల్డ్ లోన్ ఇచ్చే సంస్థలు, జ్యువెలరీ. షాపులను మాత్రమే ఎంచుకున్నాడు.సామాన్యులను లక్ష్యం చేసుకుని దోపిడీలు.చేసినట్టయితే వారిపై ఆర్థిక భారం పడుతుందని,అదే పెద్ద మాల్స్, బ్యాంకులు, గోల్డ్ లోన్ ఇచ్చే సంస్థలయితే వాటికి ఇన్సూరెన్స్ కవర్ అయ్యే అవకాశం ఉంటుందని భావించి వాటిని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది.

అంతా పకడ్బందీగా స్కెచ్ వేసే సుబోధ్ సింగ్ 2018 నుండి బీహార్ రాష్ట్రంలోని పలు జైళ్లలోనే ఉంటూ తన నెట్ వర్క్ ద్వారా రాబరీ చేయిస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. సుబోధ్ సింగ్ ముఠా దోపిడీలు చేసే నగలను నేపాల్ కు తీసుకెళ్లి విక్రయించడం, దోపిడీలలో పాల్గొన్న వారి కుటుంబాలకు కొంత చేర్చడంతో పాటు మిగతా డబ్బును పలు రకాల వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టినట్టుగా తెలుస్తోంది. పెట్రోల్ బంకులు, ఇటుకబట్టీలతో పాటు పలు రకాల వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టిన సుబోధ్ సింగ్ పరోక్ష భాగస్వామిగా ఉంటూ ఆర్థికంగా ఎదిగేందుకు వ్యూహ రచన చేసుకున్నట్టుగా సమాచారం. ఇలా చాలా రకాల వ్యాపారాల్లో భాగస్వామిగా ఉన్న సుబోధ్ సింగ్ అంతిమ లక్ష్యం మాత్రం రాజకీయాలేనని తెలుస్తోంది. ఆర్థికంగా బలపడి రాజకీయాల్లో చేరి ముఖ్య నాయుడిగా ఎదగాలన్న లక్ష్యంతో ఉన్నట్టుగా సమాచారం. సుబోధ్ సింగ్ చాలా గ్యాంగులను మెయింటైన్ చేస్తున్నట్టుగా సమాచారం. ఇందులో డైరక్ట్ గా అతనితో కాంటాక్టు అయ్యేవారి సంఖ్య 30 వరకు ఉంటుందని తెలుస్తోంది. మిగతా వారంతా కూడా గ్యాంగ్ ఇంఛార్జీల ద్వారా పనులు చేసుకుంటూ వెళ్తారని తెలుస్తోంది.గోల్డ్ థీఫ్ సుబోధ్ సింగ్ ను కరీంనగర్ పోలీసులు విచారించిన నేపథ్యంలో ఒక్క కరీంనగర్ రాబరీ కేసే కాకుండా దేశంలోని పలు కేసులకు సంబంధించిన సమాచారాన్ని కూడా సేకరించినట్టుగా తెలుస్తోంది. ఇంతకాలం సుబోధ్ సింగ్ ను పట్టుకునేందుకు లీగల్ గా ప్రూవ్ చేయలేమని ఆయా రాష్ట్రాల పోలీసులు భావించి మిన్నకుండి పోగా కరీంనగర్ దోపిడీ విషయంలో మాత్రం పోలీసులు టెక్నికల్ ఎవిడెన్సెస్ కలెక్ట్ చేయడంలో రికార్డ్ సృష్టించారు. దీంతో సుబోధ్ సింగ్ ను అరెస్ట్ చేసి కస్టడీ విచారణ చేసిన పోలీసులు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయడంతో గతంలో చేసిన దోపిడీలు, ఏయే రాబరీల్లో ప్రమేయం ఉంది అన్న వివరాలను కూడా కరీంనగర్ పోలీసుల ముందు చెప్పినట్టుగా తెలుస్తోంది. ఇదే నిజమైతే మాత్రం ఒక్క కరీంనగర్ కేసే కాకుండా దేశంలోని పలు సంచలనాత్మక దోపిడీ కేసుల మిస్టరీ వీడిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

జనసైన్యం సిటి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూనే, ఉచిత విద్య, వైద్యం కోసం దీర్ఘకాలిక పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో పాత్రికేయుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల నడ్డి విరిచే విధానాలను కొనసాగిస్తూ, దేశంలో ఆర్థిక అసమానతలను పెంచుతూ,దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ సంపన్నులకు ఊడిగం చేస్తుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం లక్షలాది ఉద్యోగాలు పోయే నిర్ణయాలు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా యువత ఉద్యోగాలు లేక సెక్యూరిటీ గార్డులుగా, జొమాటో, ఉబర్ లాంటి సంస్థల్లో పనిచేస్తున్నారని, యువత శక్తి దేశంలో నిర్వీర్యం అవుతుందన్నారు. బిజెపి పాలనపై దేశవ్యాప్తంగా తిరుగుబాటు మొదలైందని, ముఖ్యంగా యువకుల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అందుకు ఉదాహరణ కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో శనివారం చేసిన ధర్నానే నిదర్శనం అన్నారు. యువకులు స్వచ్ఛందంగా లక్షలాదిమంది ధర్నాకు వెళ్లారని, బిజెపి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి అందుకు విరుద్ధంగా రైతుల ఆత్మహత్యలకు ప్రేరేపించే విధంగా నిర్ణయాలు చేస్తుందన్నారు. కార్మికులను మరింత కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకువచ్చి




సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

సంపన్నులకు మరింత దోచి పెట్టే అవకాశం కల్పించారన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకి 2500, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కూలి భరోసా, కౌలు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూనే పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ జూలై ఆగస్టు నెలలో గ్రామాల్లో, బస్తీల్లో పర్యటనలు చేస్తామన్నారు. సమస్యలపై ఎక్కడికక్కడ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఉచిత విద్య,వైద్యం కోసం దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరిస్తామనే హామీని తెలంగాణ సర్కారు విస్మరించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి తర్వాత మాట మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో నే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామనే హామీని విస్మరించిందన్నారు జిల్లాలో వేలాది మంది పేదలకు ఇండ్లు లేవని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోవడం మూలంగా విధి లేని పరిస్థితిలో ప్రైవేట్ పాఠశాలల్లోకి తల్లిదండ్రులు తమ పిల్లలను పంపుతున్నారని, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ విపరీతంగా పెరిగిపోయిందని ఫీజులో నియంత్రణ లేకపోవడంతో హాస్పిటల్ యాజమాన్యాలు తమ ఇష్ట రాజ్యంగా రోగుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అందరికీ ఉచిత విద్య,వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ రెండు సౌకర్యాలు కల్పిస్తే సామాన్య ప్రజల జీవనం సాఫీగా సాగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు పై 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని ఎరువుల కొరతను నివారించాలన్నారు. యూరియా బుకింగ్ కోసం యాప్ పనిచేయడం లేదన్నారు. డి ఏ పి రైతులకు అందుబాటులో లేకపోవడం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెంచడం మూలంగా రైతుపై మరింత అదనపు భారం పడుతుంది అన్నారు. ప్రభుత్వం మార్క్ పెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న పంట డబ్బులు రైతులు అకౌంట్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే మూడు నెలల కాలంలో ప్రజా సమస్యలను గ్రామస్థాయిలో అధ్యయనం చేస్తూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ, ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, జిల్లా నాయకులు పుల్లెల మల్లయ్య, పున్నం రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జీతం రూ.6 వేలు.. అవినీతితో కోటీశ్వరుడయ్యాడు!



**జనసైన్యం సిటి**
రూ.6 వేల జీతంతో జూనియర్ ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించిన ఒక ప్రభుత్వ అధికారి అవినీతితో కోటీశ్వరుడిగా మారాడు. ఒడిశాకు చెందిన ఐటీడీఏ ఏఈఈ వైకుంఠనాథ్ బెహెరా ఇళ్లపై విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయన బ్యాంక్ లాకర్ల నుండి రూ.2 కోట్లకు పైగా నగదు, సుమారు 341 గ్రాముల బంగారం, రూ.45 లక్షల డిపాజిట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో 5 బహుళ అంతస్తుల భవనాలు, 14 ఖరీదైన ప్లాట్లను గుర్తించారు. విజిలెన్స్ దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి



**జనసైన్యం సిటి**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహంపై నల్లగొండలో కొందరు దుండగులు పెట్రోల్ పోసి నిప్పు అంటించిండాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం తీవ్రంగా ఖండించడం జరిగింది. ఇది చాలా బాధాకరం. ఎన్టీఆర్ ను టార్గెట్ చేసి ఇలా చేయడం, తెలుగుదేశం పార్టీని ముఖాముఖి ఎదుర్కోలేని పిరికిపందల చర్యగా దామెర సత్యం వాక్యానించారు. తక్షణమే ఈ కుట్రకు పాల్పడిన దుండగులను గుర్తించి క్రిమినల్ చర్యలతో పాటు కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని దామెర సత్యం డిమాండ్ చేశారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసిన మహనీయులు నందమూరి తారక రామారావు ు. నందమూరి తారక రామారావు అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని ఆయన అన్నారు.
నల్లగొండలో కొందరు దద్దమ్మల చర్య వలన తెలుగుదేశం పార్టీ భయపడబోదని, చంద్రబాబు నాయుడు, లోకేష్ లను అభివృద్ధిలో ఎదుర్కోలేని పిరికిపందలు, చేతకాని దద్దమ్మలు, చిల్లర దుర్మార్గపు కుట్రలకు పాల్పడడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని అలాంటి మహనీయుడి విగ్రహం ధ్వంసం చేయడానికి పూనుకోవడం ఇది దురదృష్టకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దామెర సత్యం కోరడం జరిగింది.

## వామ్మో.. 26 కిలోల బొచ్చె చేప



**జనసైన్యం సిటి**
సాధారణంగా చెరువుల్లో మత్స్యకారుల వలలకు చిక్కిన చేపలు అరకిలో నుంచి 4 కిలోల వరకు ఉంటాయి. కానీ, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో మత్స్యకారుల వలకు చిక్కిన ఓ చేప 26 కిలోల బరువు ఉండడం ఆశ్చర్యపరుస్తుంది. బొచ్చె రకానికి చెందిన ఈ చేప 26 కిలోల బరువు ఉందని, ఇలాంటివి దొరకడం చాలా అరుదని, ఇంత పెద్ద చేపను చూడలేదని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



**జనసైన్యం సిటి**
పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోతి రాంపూర్ లో రోడ్డుపైన కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నగర నాయకురాలు ఉప్పునూటి లక్ష్మీ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే అచ్చే దిన్ వస్తాయని అన్నారు కానీ పెరిగిన ధరలతో ప్రజలు చచ్చే దినాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన రెండు నెలల కాలంలో పెట్రోల్ డీజిల్ ధరలు 6సార్లు పెంచారని, గ్యాస్ ధరలను 3 సార్లు పెంచారని అన్నారు. వంట గ్యాస్ ధర పైన 29 రూపాయలు పెంచి పేద సామాన్య మధ్య తరగతి ప్రజలపై తీవ్ర బారాలు మోపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళా లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఎడ్ల రజిత,కనక లక్ష్మి,అనిత, తిరుమల, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## గోపా స్వర్ణధార సంచికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**జనసైన్యం సిటి**
మినిస్టర్ క్వార్టర్స్ లో గోపా (గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంచిక విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గౌడల్లో ఐక్యత , చైతన్యం చేయడం సంఘాన్ని ప్రోత్సహించే విధంగా గోపా ఏర్పడింది ..గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషన్స్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా గోపా స్వర్ణధార సంచికను ఆవిష్కరించడం జరిగింది .గౌడ్ ల్లో చైతన్యాన్ని నింపడానికి గోపా తీసుకున్న కార్యక్రమాన్ని అభినందిస్తున్న..ప్రభుత్వం ఉద్యోగులు ,ప్రొఫెషన్స్ గోపా లో సభ్యులుగా చేరి భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో విధిగా పాల్గొనాలి .గోపా లో భాగస్వాములు కానివారు భాగస్వామ్యమై గోపా పటిష్టత కు కృషి చేయాలి.

## బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరం

**జనసైన్యం సిటి**




కరీంనగర్ పట్టణంలోని ఎ-వన్ చికెన్ సెంటర్‌లో బాల కార్మికులు పనిచేస్తున్నారని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత సేవకు సమాచారం అందింది. వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ శ్రీ సంపత్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ సృజన్ రెడ్డి గారి సహకారంతో డీసీపీవో శ్రీమతి పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ శ్రీ సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, పోలీస్ స్పెషల్ టీమ్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంబంధిత షాపును సందర్శించారు.ఈ సందర్భంగా యజమానికి బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించి, కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలుడిని వెంటనే పాఠశాలలో చేర్పించాలని సూచిస్తూ వార్నింగ్ ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ, బాల కార్మికులు ఎక్కడైనా కనిపించినా లేదా బాలల హక్కులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# రైతుకు జరిమానా.. జాగ్రత్త..!



**జనసైన్యం సిటి**

వరి కొయ్యలు కాల్చితే భూసారం దెబ్బతినడంతో పాటు, పర్యావరణానికి హాని చేస్తుందని వ్యవసాయ అధికారులు పదేపదే చెబుతున్నా కొంతమంది రైతులు పెడచెవిన పెడుతున్నారు. GO MS NO 27 కింద కాల్చిన వారిపై రూ.5వేల నుంచి రూ.20 వేల వరకు GPలకు జరిమానా విధించే అధికారం ఉందని అధికారులు తెలిపారు. నిన్న JGTL(D) కథలాపూర్ (M ) రాజారాంతండా గ్రామానికి చెందిన ఓ రైతుకు పంచాయతీ కార్యదర్శి రూ.5 వేల జరిమానా విధించన విషయం తెలిసిందే.

# పేద ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్



**జనసైన్యం సిటి**

పెట్రో ఉత్పత్తులైన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మండిపడ్డారు.ఆదివారం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో దేశ ప్రజలను మోసం చేస్తుందని, గత రెండు నెలల కాలంలోనే ఇంధన ధరలను మూడుసార్లు పెంచి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో ప్రపంచవ్యాప్తంగా 110 డాలర్లకు ఒక బ్యారెల్ ధర ఉన్న సమయంలో పెట్రోల్ ధర 67 రూపాయలు, డీజిల్ ధర 53 రూపాయలు ఉండేదని, ప్రస్తుతం 106 డాలర్లకు ఒక బ్యారెల్ వస్తున్నా పెట్రోలు ధరలు 110 కి చేరిందని, ఇది ముమ్మాటికి ప్రధాని మోడీ వైపల్యమేనని అన్నారు. ధరల నియంత్రణ చేతగాని మోడీ ప్రధాని పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, వడ్డేపల్లి రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు బూర్గు లత, పూదరి వరప్రసాద్,సావుల మంజుల, వైద్యం కిరణ్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, భూక్య సంపత్, బత్తుల స్వరూప, కేశవేణి రమేష్, నాయకులు గట్టు రాములు, పూదరి శ్రీనివాస్, పున్న రంజిత్, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సాహిత్య మహాసభల్లో మహబూబాబాద్ జిల్లా యువకుడికి 'ఉత్తమ కవిత అవార్డు'



**జనసైన్యం సిటి**

అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ప్రతిష్టాత్మకమైన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మహబూబాబాద్ జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. నెల్లికుదురు మండలం, రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన యువ కవి వరిపల్లి అనిల్ కుమార్ అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటి 'ఉత్తమ కవిత అవార్డు' కైవసం చేసుకున్నారు.ప్రపంచంలోని వివిధ దేశాల నుంచే కాకుండా, భారతదేశం నలుమూలల నుండి ప్రముఖ కవులు, రచయితలు, పరిశోధకులు మరియు సాహితీవేత్తలు హాజరైన ఈ మహాసభల్లో అనిల్ కుమార్ రాసిన కవితకు ఈ విశిష్ట పురస్కారం లభించింది. శనివారం జరిగిన ఘనమైన సభలో దేశ విదేశాల సాహితీ దిగ్గజాల సమక్షంలో ఆయనకు ఈ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఎందరో లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొన్న ఈ ప్రపంచ స్థాయి వేదికపై మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం మరియు రాజులకొత్తపల్లి గ్రామం పేరును నిలబెట్టడం పట్ల జిల్లా ప్రజలు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అనిల్ కుమార్ మాట్లాడుతూ..."ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వేదికపై మన ప్రాంతం పేరును చాటిచెప్పే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతంగా, నా అదృష్టంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, నా వెన్నంటి నిలిచిన నా కుటుంబ సభ్యులకు, మిత్రులకు, నా గ్రామ ప్రజలకు మరియు శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు."అంతర్జాతీయ స్థాయిలో అవార్డు సాధించి జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేసిన వరిపల్లి అనిల్ కుమార్‌కు గ్రామ ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు, కవులు మరియు పలువురు సాహితీ అభిమానులు సాదరంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# గన్ తో కొండగట్టు ఆలయంలో




కొండగట్టు ఆంజన్నను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మంత్రోచ్ఛరల నడుమ స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. ఆయన వెంట వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది వెపన్తో ఆలయంలోకి ప్రవేశించడం కలకలం రేపింది. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినప్పటికీ ఆలయ అధికారులు పట్టించుకోలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సామాన్య ప్రజల పాలిట యమపాశంగా మందమర్రి యాపల్ టోల్ గేట్ ఎన్ హెచ్ 363



**జనసైన్యం సిటి**

మంచిర్యాల జిల్లా మందమర్రి యాపల్ టోల్ గేట్ (NH 363) సామాన్య ప్రజల పాలిట యమపాశంగా మారింది!

మొన్న చేపల లారీ బీభత్సం సృష్టించి స్థానికులను వణికించింది. ఆ నెత్తురు మరకలు ఇంకా మానకముందే.. ఈ రోజు ఉదయం TGSRTC సూపర్ లగ్జరీ బస్సు రక్షణ గ్రిల్స్‌ను ముక్కలు ముక్కలు చేసుకుంటూ, నేరుగా సర్వీస్ రోడ్డుపైకి దూసుకొచ్చి బోల్తా పడింది! అదృష్టం బాగుండి ప్రయాణికులు దిగిపోయారు కాబట్టి సరిపోయింది.. లేదంటే ఈ రోజు మందమర్రిలో శవాల దిబ్బలు లేచేవి కావా?

హైవే పక్కన నివసించే ప్రజలు, వ్యాపారులు ఇప్పుడు ఇళ్లల్లో ఉండాలన్నా భయపడుతున్నారు. ఏ క్షణంలో ఏ లారీనో, బస్సో వచ్చి తమ ఇళ్లపై పడుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు!

ఇంకా ఎంత మంది చావాలి?

పాలకులు సమాధానం చెప్పాలి!పాలకులారా.. అధికారులారా.. మీ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది ఈ రోడ్డుపై ప్రమాదానికి గురై చావాలి?

ఒక సామాన్యుడు రోడ్డు దాటాలంటే ఎంత మంది ప్రాణాలు బలికావాలి?ఇంకా ఎన్ని కుటుంబాలు రోడ్డున పడితే మీ కళు తెరుచుకుంటాయి? ఎన్ని శవాలు చూస్తే మీకు తృప్తి కలుగుతుంది?కోట్లతో టోల్ రోడ్లు వేయడం కాదు.. ఆ రోడ్డు దాటే స్థానికుడి ప్రాణానికి రక్షణ కల్పించడం మీ బాధ్యత కాదా?

అండర్ పాస్ లేకపోవడమే శాపం!

ఇక్కడ వెహికల్ అండర్ పాస్ (VUP) ఎందుకు నిర్మించలేదు? ఒక అండర్ పాస్ నిర్మించి ఉంటే ఈ రోజు స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఈ చావు భయాలు ఉండేవా?ఒక హైవే కట్టేటప్పుడు స్థానిక ప్రజల భద్రతను గాలికొదిలేస్తారా? మీ ఇంజనీరింగ్ లోపాలు, ప్లానింగ్ వైఫల్యాలకు సామాన్యుడు బలి కావాలా?సర్వీస్ రోడ్డుపై నడిచే సామాన్యుడి ప్రాణానికి మీరిచ్చే గ్యారెంటీ ఏంటి??ఇకపై జరిగే ప్రతి చావుకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత!పాలకులు, అధికారులు ఏసీ గదుల్లో కూర్చొని తమాషా చూస్తున్నారా? భవిష్యత్తులో ఇక్కడ ఇంకా ఎలాంటి ఘోరాలు జరుగుతాయోనని జనం వణికిపోతున్నారు.స్పష్టంగా హెచ్చరిస్తున్నాం.. ఇకపైన మందమర్రి యాపల్ టోల్ గేట్ సమీపంలో ఏ ఒక్క చిన్న ప్రమాదం జరిగినా, ఏ ఒక్కరి ప్రాణం పోయినా దానికి ప్రత్యక్ష బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే! ప్రజా ఆగ్రహానికి మీరు బలవ్వక తప్పదు! ?

మా డిమాండ్లు ఇవే - తక్షణమే చర్యలు చేపట్టాలి: యుద్ధప్రాతిపదికన వెహికల్ అండర్ పాస్ (VUP) నిర్మించాలి.నామమాత్రపు ఇనుప గ్రిల్స్ తీసేసి.. సర్వీస్ రోడ్డు వైపు వాహనాలు రాకుండా పటిష్టమైన కాంక్రీట్ రక్షణ గోడలు (Crash Barriers) కట్టాలి.టోల్ ప్లాజా పరిసరాల్లో మితిమీరిన వేగాన్ని అరికట్టేలా స్పీడ్ బ్రేకర్లు, అధునాతన నిఘా వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.

## ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి



**జనసైన్యం సిటి**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహంపై నల్లగొండలో కొందరు దుండగులు పెట్రోల్ పోసి నిప్పు అంటించిండాన్ని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు తీవ్రంగా ఖండించడం జరిగింది. ఇది చాలా బాధాకరం. ఎన్టీఆర్ ను టార్గెట్ చేసి ఇలా చేయడం, తెలుగుదేశం పార్టీని ముఖాముఖి ఎదుర్కోలేని పిరికిపందల చర్యగా వంచ శ్రీనివాస్ రెడ్డి వాక్యానించారు. తక్షణమే ఈ కుట్రకు పాల్పడిన దుండగులను గుర్తించి క్రిమినల్ చర్యలతో పాటు కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వంచ శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసిన మహనీయులు నందమూరి తారక రామారావు గారు. నందమూరి తారక రామారావు గారు అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత నందమూరి తారక రామారావు గారికి దక్కుతుందని వంచ అన్నారు. నల్లగొండలో కొందరు దద్దమ్మల చర్య వలన తెలుగుదేశం పార్టీ భయపడబోదని, చంద్రబాబు నాయుడు, లోకేష్ లను అభివృద్ధిలో ఎదుర్కోలేని పిరికిపందలు, చేతకాని దద్దమ్మలు, చిల్లర దుర్మార్గపు కుట్రలకు పాల్పడడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని అలాంటి మహనీయుడి విగ్రహం ధ్వంసం చేయడానికి పూనుకోవడం ఇది దురదృష్టకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వంచ శ్రీనివాస్ రెడ్డి కోరడం జరిగింది.



జలపతికి జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్ కె రాజు కు జన్మదిన శుభాకాంక్షలు




రాజేష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# మెదడు కణితి సమస్య ప్రమాదకరం, ప్రాణాంతకం !

(08 జూన్ "ప్రపంచ మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) దినం" సందర్భంగా)

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



ప్రపంచవ్యాప్తంగా 08 జూన్ రోజున "ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే)" పాటించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభమైంది. మెదడు కణితి లేదా బ్రెయిన్ ట్యూమర్ లేదా లంప్స్ లేదా గడ్డల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్థులకు భరోసా ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ప్రపంచ మెదడు కణితి దినం-2026 ఇతివృత్తంగా "వ్యాధిని ముందస్తుగా గుర్తించడం పట్ల అవగాహన, రోగ నిర్ధారణలో ఉన్న అంతరాన్ని తగ్గించడం" అనే అంశంపై అవగాహన కల్పించడం జరుగుతోంది. 2019 అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3.40 లక్షల మెదడు కణితి రోగులు, 2.27 లక్షల బ్రెయిన్ ట్యూమర్ కారం మరణాలు నమోదు అయ్యాయి. భారత్‌లో సాలీనా దాదాపు 28,000 కేసులు, 24,000 మరణాలు జరుగుతున్నాయి. భారత్‌లో 2 శాతం వరకు మెదడు కణితి సమస్యలు వస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. కేంద్ర నాడీ మండల సమస్యగా గుర్తించబడిన బ్రెయిన్ ట్యూమర్ సమస్యలు రాకుండా జాగ్రత్త పడడంలో తరుచుగా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గమని గమనించాలి.

**బ్రెయిన్ ట్యూమర్‌కు ప్రధాన కారణాలు:**

మెదడులోని ఏదో ఒక భాగంలో అసాధారణంగా కణజాలం పెరగడంతో కణితులు లేదా ట్యూమర్స్ ఏర్పడి తీవ్ర సమస్యగా ఉత్పన్నం అవుతుంది. మెదడు కణితి సమస్యలకు స్పష్టమైన కారణాలు ఏమీ ఊహించలేము. అనువంశిక, రేడియో (ఎక్స్ కిరణాలు) కిరణాలు సోకడం, పురుగు మందులకు గురి కావడం, ప్రమాదకర రసాయనాల సమీపాన పని చేయడం లాంటి కారణాల వల్ల మెదడు కణితి సమస్యలు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్ని వయస్సుల వారికి మెదడు కణితి సమస్యలు రావచ్చని, 10 ఏండ్ల లోపు పిల్లలు, 50 ఏండ్లకు పైబడిన వయోజనులకు ఈ సమస్య ఎక్కువగా రావచ్చు మెదడు కణితి సమస్య వల్ల 9 - 12 మాసాల్లో మరణం సంభవించవచ్చని, కొద్ది రోగులు మాత్రమే 3 ఏండ్ల వరకు బతకవచ్చని తేలింది.

**మెదడు కణితి రోగ లక్షణాలు - చికిత్సా మార్గాలు :**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాల్లో తీవ్రమైన తలనొప్పి, వణకడం, వాంతులు, జ్ఞాపకశక్తి సమస్యలు, నీరసం, మూర్ఛలు, నిలబడలేక పోవడం, నడకలో ఇబ్బందులు, మాటలో తత్తరపాటు, మింగడంలో సమస్యలు, దృష్టి సమస్యలు లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి గుర్తించడంలో ఎంఆర్ఐ, సిటి స్కాన్, సెరిబ్రల్ ఆంజియోగ్రామ్‌లను వాడతారు. కణితుల పరిమాణం, గ్రేడ్, దశ, లొకేషన్, స్వభావాలను బట్టి వైద్యం అందిస్తారు. రేడియోషన్, కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, స్టీరాయిడ్స్ వాడకం, మెదడులోని అదనపు ద్రవాలను తొలగించడం లాంటి చికిత్సలు చేస్తారు. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించే అవకాశం కూడా ఉంటుంది.

కణితులు ముదిరితే జీవితకాలాన్ని కొంత వరకు పెంచవచ్చని, పూర్తి చికిత్సకు అవకాశం లేదని తెలుసుకోవాలి. మనసుకు, దేహానికి వారధిగా పని చేస్తున్న మెదడును తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ చురుకైన, సరళమైన, మంచి అలవాట్లు కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకుందాం, ఆరోగ్యంగా కొనసాగుదాం.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఎ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి







ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహేబ్ మొహోళ్ల, రజ్వీచమన్ సిటిజన్ కాలనీ, సలఫీ నగర్, హుస్సేనీపుర, ఆల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. సూర్యుడు భగ, భగ నిప్పులు కురిపించే విధంగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా దాన్ని లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ ను బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దిన్, అన్నేమల్ల సురేష్, గాలి రాజు, తాజుద్దీన్, సాజిద్, వసీం, ఇంతియాజ్ మిర్జా, మేరాజ్, షబ్బీర్, మిర్జా పాషా, షాకిర్ నహ్దీ, సాలాం చావూష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660







# జనచిత్రం



# మనశ్శాంతి - కర్మ



మనశ్శాంతి, కర్మలు..
ఒకదానితో మరొకటి...
లతల వలె పెనవేసుకుంటాయి
సత్కర్మలు చేసిన వారికి..
మనశ్శాంతి తోడవుతుంది
దుర్మార్గం, అవినీతి, అరాచకం వల్ల..
తాత్కాలిక లబ్ది లభించవచ్చేమో కాని..
శాశ్వతంగా మనశ్శాంతి కరువు ఖాయం !
ప్రతీకారం బలహీనుల లక్షణం..
క్షమించడం శక్తివంతుల ఆయుధం
క్షమించుటకు సదాలోచన కావాలి
ప్రతీకారానికి అనాలోచిత ఆవేశం చాలు
క్షమించడానికి దయాగుణం చాలు
ప్రతీకారానికి విధ్వంస గుణం కావాలి !

జేబులు పూర్తిగా ఖాళీ అయినా..
ప్రపంచమంతా వ్యతిరేకించినా..
వందల సార్లు ఓటమి ఎదురైనా..
పలుమార్లు తెలియక మోసపోయినా..
ఓటమి అంగీకరించని మనిషి..
నేడు కాకపోయినా రేపైనా గెలువగలడు !
ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయినా..
తన మీద తనకు నమ్మకం చేజారినా..
రేపటి కలలు కనడం మానేసినా..
ఓటమికి జడిసి ఏకాగ్రత కోల్పోయినా..
ఆడక ముందే ఓటమి అంగీకరించినా..
మనిషి అసలైన ఓటమిని పొందినట్లే !

మధుపాలీ

## కుమార్ ఆర్మీకి సెలక్ట్ అయిన దినేష్ కుమార్ సన్మానం



**జనసైన్యం సిటి**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి కి చెందిన బోడ రవీందర్, మాధవి దంపతుల కుమారుడు బోడ దినేష్ కుమార్ ఆర్మీకి సెలక్ట్ అయ్యారు. సందర్భంగా దినేష్ కుమార్ ను పలువురు పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు బొక్కల రామ్ రెడ్డి, యాళ్ల రాజేశ్వర్రెడ్డి, పిట్టల తిరుపతి, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోత్తూరు గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**జనసైన్యం సిటి**

పోత్తూరు గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో యువకుల కేరింతలు, శివశక్తుల పూనకాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగారాజన్న సిరిసిల్ల జిల్లా వఈ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు గారుడ గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పంటలు, వర్షాలు సమృద్ధిగా కురియాలని మొక్కులు చెల్లించారు.....

# ప్రాణికోటి మనుగడ కోసం సముద్రాలను కాపాడుకోలేమా !

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

(08 జూన్ "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం" సందర్భంగా)



పైగా

భూగ్రహాన్ని 71 శాతం వరకు జలమే ఆక్రమించుకొని అసంఖ్యాక జీవుల మనుగడకు ఊపిరి పోస్తున్నది. సముద్ర జలాల ప్రాణికోటికి ప్రాణ వాయువును అందిస్తూ, బిలియన్ల మానవాళికా జీవనోపాధులను కల్పిస్తూ, దాదాపు 80 శాతం జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి మహా సముద్రాలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సముద్ర జలాలు అతిగా చేపలను పట్టడం, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, సముద్ర ఉపరితలాల ఉష్ణోగ్రతలు పెరగడం, జల ఆమ్లీకరణ, సముద్ర జీవ వైవిధ్యం లాంటి పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది. నేడు కేవలం 17 శాతం నేల, 8 శాతం మహాసముద్రాలు మాత్రమే పరిరక్షించబడుతున్నాయి. మహాసముద్రాల దీర్ఘకాలిక మనుగడలు, బీచ్‌లు, సముద్ర సంపద, జల చక్రం, కార్బన్ చక్రం, సముద్ర ఆహారం, ఉపరితల రవాణా, ఓడ రేవులు, సముద్ర క్రీడలు, సముద్ర శ్వచ్ఛత, సముద్ర వనరుల వినియోగం మొదలగు పలు అంశాలు మహాసముద్రాలతో ముడిపడి ఉన్నాయి. ధరణిని నీలి గ్రహంగా పిలవడానికి నీలి వర్ణపు మహాసముద్రాలే కారణం. మనం 30 శాతం వరకు సముద్రాలను సంరక్షించుకోగలిగితే వాతావరణ సానుకూల మార్పులు, జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిర జీవ వ్యవస్థలు సుసాధ్యం అవుతాయి. నేడు భూమండలంపై పసిఫిక్ (అత్యంత పొడవైన, లోతైన), అట్లాంటిక్(అతి లవణ సాంద్రత), ఇండియన్, అర్కిటిక్(అతి చిన్న, అతిశీతల, అతి ఇరుకైన), అంటార్కిటిక్(సదరన్) అనబడే ఐదు ప్రధాన మహాసముద్రాలు ఉన్నాయని మనకు తెలుసు.

### మహాసముద్రాలను కాపాడితే అవి మానవాళిని కాపాడుతాయి:

1992లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 08 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం (వరల్డ్ ఓసియన్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మహాసముద్రాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, వాటిని పరిరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాల మనుగడ సుసాధ్యం అవుతుందని వివరించడం జరుగుతుంది. సముద్ర చేపలను పరిమితులకు మించి అతిగా పట్టడం వల్ల అపార్థాలు జరుగుతాయని వివరించడం ప్రధానమైనదిగా భావిస్తున్నారు. ప్రపంచ మహాసముద్రాల దినం-2026 ఇతివృత్తంగా "పునఃకల్పన : మనకు తెలిసిన ప్రపంచం ఆవల, మన సముద్రాలతో ఒక నూతన బంధం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జోడిస్తూ, ఆవిష్కరణలను ఊతం ఇస్తూ, సాంప్రదాయ పద్ధతులకు మెరుగులు దిద్దుతూ మహాసముద్రాల ఆరోగ్యాలను కాపాడడం కొనసాగాలి. ప్రతి ఏట 13 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లోకి చేరుతున్నాయి. నేడు మహాసముద్రాలను డంపింగ్ యార్డులుగా పరిగణించడం ప్రమాదకరం, ఆక్షేపణీయం. దీని వల్ల మహమ్మారి వైరస్‌లు, సునామీలు, తుఫాన్లు, అకాల వర్షాలు, తీవ్ర అనారోగ్యాలు లాంటి విపత్తులు వస్తున్నాయి. నేడు మహాసముద్రాలను కాపాడడానికి దాదాపు 2,000లకు సంస్థలు కృషి చేయడం ముదావహం.

### లక్షల జీవుల నెలవులు:

భూమిపై ఉన్న జలవనరుల్లోనే 90 శాతం వరకు జీవావరణం దాగినఉంది.భూమి ఉపరితల జలాల్లో 97 శాతం మహాసముద్రాల్లోనే దాగి ఉన్నాయి.అన్ని మహాసముద్రాల ఘనపరిమాణం 1.35 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు ఉండగా, సముద్రాల సగటు లోతు 3,700 మీటర్లుగా రికార్డు అయ్యింది. సముద్రాల్లో 2,30,000 రకాల జీవజాతులు గుర్తించబడినవి. ప్రపంచ మానవాళి దృష్టిని మహాసముద్రాల పరిరక్షణ వైపు మరల్చడంతో పాటు సముద్రాలను నిలబెడితేనే అవి ప్రాణికోటిని కూడా నిలుపుతాయని గుర్తుంచుకోవాలి. దాదాపు 3 బిలియన్ల ప్రజలు సముద్ర జలాలపై పోషకాహారం కోసం ఆధారపడి జీవనోపాధులను పొందుతున్నారని, దాదాపు 10 శాతం ప్రజలు సముద్ర చేపల మీద ఆధారపడి జీవితాలను గడుపుతున్నారని తెలుసుకోవాలి.

ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు, పౌర సమాజం చేయి చేయి కలిపి మహాసముద్రాలను పరిక్షించుకోవాలి, రేపటి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. జలమే జీవనాధారమని, సముద్రాలను కాపాడితేనే ఉజ్వల భవిత అని భావిస్తూ సముద్ర దేవతకు రక్షణ గొడుగు పడుతూ, రక్షించమని వేడుకుందాం.

# కవితమ్మ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రజలకు ఉచితంగానే విద్య, వైద్యం.




**జనసైన్యం సిటి**

కవితమ్మను తెలంగాణకు తొలి మహిళ ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రంలో మహిళల స్థితి గతులు మారుతాయి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మ్యాకల తిరుపతి ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు. కానీ రాష్ట్ర ఎర్పడిన తరువాత ప్రజలు ఆశించిన స్థాయిలో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచెయ్యలేదు కనుకనే కేసిఆర్ ను ఇంటికి పంపించారు. తరువాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నాలుగు వందల ఇరవై హామిలి ఇచ్చి అధికారంలోకి వచ్చారు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాదిరిగా భూములను అమ్మడం లేదా చౌకగా వారి అనుచరులకు అప్ప చెప్పటమే తప్ప వారికి ప్రజా సంక్షేమం మీద ధ్యాస లేదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యల మీద కేవలం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ మాత్రమే పోరాటం చేస్తుందని వారు అన్నారు. కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు ఒక్కతే ఈ ప్రభుత్వ అవినీతి ప్రశ్నిస్తుందని రానున్న రోజులలో తెలంగాణకు కవితమ్మ నాయకత్వం అవసరం కవితమ్మ ప్రవేశ పెట్టిన పాంచజన్యం ఈదేశ రాజకీయాలలో ఒక విప్లవాత్మక నిర్ణయం ఈ దేశంలో ఇప్పటికీ కవితమ్మ చెప్పిన పంచ సూత్రాలను ప్రవేశ పెట్టిన నాయకుడేలేరు అందుకే రాష్ట్ర ప్రజానీకం కవితమ్మ వైపు చూస్తుంది ముఖ్యంగా మహిళలు, యువకులు, రైతులు తెలంగాణ ఉద్యమకారుల, బడుగు బలహీన వర్గాలు ఈరోజు కవితమ్మ అడుగులో అడుగేసి ముందుకు నడవడం కోసం చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక చొప్పదండి నియోజకవర్గం నాయకులు గుండేటి తిరుపతి, పిట్టల సత్యం, యండి బషిర్, జిల్లా బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అధివాసి జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు మల్లారెడ్డి, చంటి శ్రీనివాస్, సిపెల్లి వెంకటేష్, గాలిపెల్లి రత్నాకరచారి, లింగంపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి తిరుపతి యండి రాజీ, పుసాల పవన్, యండి బషీర్, కైఫ్, నునే చరణ్, పల్లె శారద, అంజలి, అపర్ణ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ తిండి రోగాల బండి




కలియుగంలో కల్తీ
రాజ్యమేలుతుంది
కాసుల కక్కుర్తికితో
చేసే మోసాలు
మనుషులు తినే
ఆహారాన్ని కల్తీ చేసి
శరీరాన్ని రోగాల
రొంపిగా మార్చి
మృత్యుకుహూరంలోకి
నెట్టుతున్నాయి
పాలల్లో నీళ్ళు పోసి
ఎక్కువ కాలం నిల్వ
కోసం రసాయనాలు కలిపి
పండ్లను మగ్గించడానికి
కార్బైడ్ మందు వాడి
ప్రజల ప్రాణాలతో
చెలగాట మాడే వ్యాపార
దోపిడీని అరికట్టాలి
హోటల్లో స్ట్రీట్ ఫుడ్స్ లో
లభించే కల్తీ తిండి
మనిషిని రోగాల బండిని
చేసే కల్తీ కాలుష్యాన్ని
అరికడుదాం
పప్పులో రాళ్ళు నూనెల్లో జిడ్డు
మిర్చిపోడర్లో ఇటుక పొడి కలిపి
కల్తీకి పాల్పడి మానవుల
ఆరోగ్యాన్ని రోగాల మయం
చేసే విష సంస్కృతి
పెచ్చురిల్లింది
కల్తీ రహిత సమాజమే
మన లక్ష్యం కావాలి
ఆహార కల్తీని అరికడుదాం
ప్రజారోగ్యాన్ని పెంచుదాం
సురక్షిత ఆహారం తిందాం
ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం
కల్తీ లేని ఆహారంతోనే
ఆరోగ్యం లభిస్తుంది
కల్తీని ఎదురిద్దాం
ప్రజారోగ్యాన్ని రక్షిద్దాం

**నేదునూరి కనకయ్య**

## పెద్దమ్మ గుడి వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామనికి ఆర్టీసీ బస్సును పెద్దమ్మ గుడి వరకు పునరుద్ధరించాలని స్థానిక సర్పంచ్ మరియు పాలకవర్గం కలిసి బుధవారం కరీంనగర్ డిపో 1మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ పెద్దలింగాపురం గ్రామంలోకి కరీంనగర్ డిపో 1 బస్సు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం బస్టాండ్ వరకు నడిచేదని, ప్రస్తుతం గ్రామంలోకి రాకుండా, ఊరుకు పక్కన ఉన్న పెట్రోల్ బంక్ రోడ్డు మీదుగా నడుపుతుండడంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు గ్రామంలో నుండి పెట్రోల్ బంక్ వరకు వచ్చి బస్సు ఎక్కాలంటే వికలాంగులు, వృద్ధులు ఇతరులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పెద్దమ్మ గుడి వరకు బస్సు ను పునరుద్దించాలని కోరుతూ కరీంనగర్ డిపో1 మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడంతో రూట్ మ్యాప్ చేయించి తప్పకుండా బస్సును పునరుద్దిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యులు విజయ, రాణి రవి, మరియ ,లక్ష్మి అనిల్ కుమార్ ,రజనీకాంత్ ,శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో జై కిసాన్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెడ్డి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకోగా, గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాటపెల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి కిష్టారెడ్డి రెడ్డి... సంఘం సభ్యులు నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ సెట్ ముఖ్యమా ? హెల్మెట్ ముఖ్యమా ?




# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలం వెల్జిపురం హై స్కూల్ 2005-2006 బ్యాచ్ కు చెందిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం వెల్జిపూర్ హై స్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు చదువు కొనే సమయంలో చేసిన పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు చకార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు చెప్పిన హిత బోధ మాటలు చదువు మాకు జీవితం లో మంచి మెట్టుకు తీసుకెళ్లింది అని పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె రాజయ్య, పి శివకుమార్, ఐ రవీందర్ రెడ్డి ,ఎ కిషన్, జయసేనా రెడ్డి, లతోపాటు గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ,ఉమాశరత్ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత తోనే ఆకలి చావులు అంతం



నేదునూరి కనకయ్య

'ఆకలితో ఉన్నవారికి ముందు అన్నం పెట్టు ఆ తర్వాత వేదం చెప్పు అంటాడు స్వామి వివేకానంద"

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా జూన్ 7తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. నిర్వహిస్తారు. 2019 సంవత్సరం లో జూన్ 7 న ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ ను(ఫీఓఎ) దీనికి ప్రారంభించారు. ఈరోజు ప్రజల ఆహారభద్రత కలుషిత హారం వల్లవచ్చే అనారోగ్యాలు నివారించడం సురక్షితమైన ఆహార అలవాట్ల పై ప్రజల్లో అవగాహన కలిగించడం ఈరోజు ఒక ముఖ్య ఉద్దేశం. 2026వ సంవత్సరం ఇతివృత్తం భారం నుండి పరిష్కారాల వరకు ప్రతిచోట సురక్షితమైన ఆహారం . నినాదం ఆహార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదంతో ప్రచారం సాగుతుంది. ఆహార సంబంధించిన ఆరోగ్యాల భారాన్ని తగ్గించడానికి సైన్స్ మరియు డేటా ఆధారిత తక్కువ ఖర్చుతో పరిష్కారాలు కనుగొనడం. సంబందించిన అనేక విషయాలమీద సదస్సులు సమావేశాలు నిర్వహిస్తారు.

వ్యవసాయ క్షేత్రం నుండి మనము తినే ప్లేట్ వరకు ప్రతి దశలో ఆహారాన్ని సురక్షితంగా ఉంచడంఆహార కల్తీలు వారి కట్టడం ప్రమాదకర రసాయనాలు మరియు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవడం

ప్రపంచ మానవాళికి ఆహారభద్రత సమస్యగా పరిణమించింది. ఒక వైపు కరోనా మహమ్మారి మరొకవైపు పర్యావరణ సంక్షోభం దీనికి తోడు అనేక దేశాలలో అంతర్గత యుద్దాలు వెరిసి ఆకలి చావులు పెరుగుతున్నాయి. పలు దేశాలలో కరువు కరాల నృత్యం చేస్తూ ఎంతో మందిఆకలి చావులకు బలై మరణిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఆకలి చావులు పెరుగుతున్నాయి. కోవిడ్ మరణాల కంటే ఆకలి చావుల సంఖ్య ప్రభుత్వాలకు సవాలుగా పరిణమించింది . ప్రపంచములో రాజకీయ అస్థిరత ఉన్న దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయని. పలుదేశాల్లో రాజకీయ సంక్షోబాలు రాజకీయ అస్తిరతర రాజ్యమేలడం వల్లపేద దేశాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కరోనా వైరస్ ప్రభావం తో పరిస్థితులు మరింత దిగజారాయని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసే ఆక్స్ ఫామ్ సంస్థబాధాకరమైన విషయాలను వెల్లడించింది. ఆకలి కారణంగా ప్రపంచంలో ప్రతి నిమిషానికి 11 మంది చనిపోతున్నారని ప్రకటించింది.గత యేడాది తో పోలిస్తే ఆకలితో మరణించిన వారి సంఖ్య6 రెట్లుఎక్కువగ వుంది అని అంచనా వేసింది.ది హంగర్ ముల్టిప్లయిస్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది.

2021 ప్రకారం ప్రపంచ జనాభాలో 10% జనాభా పోషకాహారలోపముతోబాధపడుతున్నరు. 30 శాతం జనాభాకు తగిన ఆహారం దొరకడం లేదు. అదనంగా 11 కోట్ల ప్రజలు ఆకలి కోరల్లో చిక్కుకున్నారని .ప్రజా పంపిణీ వ్యవస్థ వైఫల్యం. లోపభూయిష్టమైన ఆహారభద్రత విధానం నిరుద్యోగం పెరగడం .ఆహార కొరత పెరగడం గత ఏడాదితో పోలిస్తే ఆకలితో మరణించిన వారి సంఖ్య అధికంగా ఉన్న విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15 కోట్ల ప్రజలు ఆహారం లభించక ఇబ్బందులు పడుతున్నారని నమోదైంది .గత యేడాది కంటేఇది రెండు కోట్లు ఎక్కువ. కొన్ని దేశాల్లో ప్రజలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. అంతర్గత రాజకీయ పరిస్థితుల వల్ల ఎక్కువమంది సంక్షోభం ఎదుర్కొంటున్నారు .

దేశములో2021బి22లో315 టన్నుల.రికార్డ్ స్థాయి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. .ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారత దేశం స్వయం సమృద్ధి దశకు చేరిన పోషకాహార లోముతో బాధపడుతున్న జనాభా2018 లో13.8 శాతం ఉండగా2020 నాటికి15.3 శాతానికి క్రమంగా పెరుగుతూ వుంది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో మిగులు సాధించినప్పటికీ నిరుద్యోగం పేదరికం వల్ల ప్రజల కొనుగోలు శక్తి ఆశించిన మేరకు పెరగలేదు.కొనుగోలు సామర్థ్యం కొరవడింది.పోషకాహారం లోపమువల్ల ఆకలి చావులు పెరుగుతున్నాయి.

భారత దేశములో దాదాపు14 శాతం(,190 మిలియన్స్) ప్రజలు పోషకారం లోపముతో 5 యేండ్ల లోపు వయస్సు వున్న పిల్లలు 20 శాతం తక్కువ బరువుతో వున్నారు.52 శాతం 15బి49 యేండ్ల లోపు మహిళల్లో రక్తహీనతతో సతమత మౌతున్నారని అంచనాలు తెలుపుతున్నాయి.

ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 2021లో 116 దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశం స్థానం అట్టడుగు 101 స్థానములో వుండటం విచారకరం.2020 లో భారత్ స్థానం 94 వుండగా 2021 నాటికి 101 స్థాయికి దిగజారింది. శ్రీలంక 65 వ స్థానం బంగ్లాదేశ్ 76 వ స్థానం పాకిస్థాన్ 92 స్థానములో వుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 15.5 కోట్ల మందిఆహార సంక్షోభం లో బతుకుతున్నారని .ఈ సంఖ్య గత ఏడాదితో పోలిస్తే రెండు కోట్లు ఎక్కువ అని కరోనా కారణంగా వచ్చిన లాక్ డౌన్ కూడా ఆహార సంక్షోభానికి కారణమైందనిఅధ్యయనంలో తేలింది. .కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ పతనం కావడం ఆకలి చావులుకు కారణంగా పేర్కొంది .

ఆఫ్ఘనిస్తాన్ " దక్షిణ సూడాన్ సిరియా యేమన్ లాంటి యుద్ధ సంక్షోభాలు వున్నదేశాలలో ఆకలిచావుల తీవ్రత ఎక్కువగాఉందని ఆక్స ఫామ్ సంస్థఆందోళన వ్యక్తం చేసింది.

ప్రతిరోజు 5 లక్షల మందికి తిండి దొరకని పరిస్థితి ప్రపంచంలో నెలకొని వుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. .లిఆకలి లి లి"విప్పత్తు లిఇలాగే కొనసాగకుండ ప్రభుత్వాలు సత్వర చర్యలు చేపట్టాలి. ఆకలిపై పోరాటం చేస్తున్న సంస్థలకు అవసరమైన సహాయం అందించాలని .ఆకలితో అలమటిస్తున్న వారికి సహాయం

చేరువయ్యేలా చూడాలని ఆకలిని తగ్గించడానికి యున్ చేస్తున్న ప్రయత్నాలకు నిధులు సమకూర్చాలని ప్రపంచదేశాలకు పిలుపు నిచ్చింది. గ్లోబల్ వార్మింగ్ పర్యావరణ సంక్షోభాలు ప్రకృతి విప్పత్తులు మరియు కరోనా మహమ్మారి ప్రపంచంలో సంభవిస్తున్న ఆర్థిక పరిణామాలు ప్రపంచం లో ఆహారపదార్థాల ధరలు40 శాతం పెరుగుదలకు కారణమైంధని పేర్కొంది. ఈ ఆర్థిక స్థితి ప్రకృతి ఉప్పెన .10 లక్షల మందిని ఆకలిలోకి నెట్టివేసిందని నివేదికలో తెలిపింది. ఆయాదేశాల్లోని రాజకీయ అస్థిరత అంతర్గత రాజకీయ పరిస్థితుల వల్ల ఎక్కువ మంది ఆకలి సంక్షోభాన్ని ఎదురుకుంటున్నారు. వాతావరణ విప్పత్తుల వల్ల5'20 లక్షల మంది కటిన పేదరికంలో కి నెట్టవేయబడ్డారు.

కొన్ని దేశాలలో జరుగుతున్నఅంతర్గత యుద్దాలుఒక వైపు కరోనా మహమ్మరి విజృంభణమరో వైపు ప్రపంచ దేశాలకు సవాల్ గ పరిణమించింది.

ప్రపంచ.వ్యాప్తంగా సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు తమ తమ బలగాల పటిష్టతకు కోసం 5100 కోట్ల డాలర్లు కర్చు చేశాయనీ ఆక్స్ఫామ్ నివేదిక తెలిపింది.ఇది ప్రపంచములో పేదల ఆకలితీర్చడానికి ఐక్యరాజ్య సమితికి కర్చు చెయ్యాలనుకున్నా దాని కన్నా 6 రేట్లు ఎక్కువని



ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించింది. అంతర్గత యుద్దాలు ఉగ్రవాదంవిచ్ఛిన్న కర పరిస్థితు లు ఆహార సంక్షోభానికి శాపంగా పరిణమించాయని ఆక్స్ ఫామ్ సంస్థ తెలిపింది.

అంతర్గత రాజకీయ సంక్షోభాలు వల్ల ప్రజలు పేదవాళ్ళు అవుతున్నారని యుద్ధాల వల్ల పేదలు నష్టపోతున్నారని నివేదికలో వెల్లడించింది. ధనిక దేశాలు ఐక్య రాజ్య సమితి ద్వార ఆకలిచావులు ఎక్కువగా వున్నదేశాల్లోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించాలని ఆక్స్ఫామ్ సంస్థ సూచించింది ఈ సూచనను మన్నించి మానవతా దృక్పథంతో ఆకలి చావులను అరికట్టే కార్యాచరణకు ధనిక దేశాలు పూనుకొంటాయని ఆశిద్దాం.

సుప్రీం కోర్టు సూచన పాటించాలి

భారత దేశంలో ఇక ముందు ఆకలి చావులు ఉండకూడదని . ప్రజల సంక్షేమంప్రభుత్వాల రాజ్యాంగపరమైన బాధ్యత అని.కమ్యూనిటీ కిచెన్లపై ప్రణాళిక రూపొందించి వెంటనే రిపోర్ట్ఇవ్వాలని దేశ అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టుకేంద్ర ప్రభుత్వానికి సూచించింది.ఇక నుంచి ఆకలి చావులు అనే మాట వుండకూడదని దీని కోసం కేంద్రంఎటువంటి ప్రణాళికలు అమలుచేస్తున్న ది వెంటనే తెలుపాలని సుప్రీం కోర్టు సూచించింది. ప్రజా సంక్షేమం రాజ్యాంగ పరమైన బాధ్యత. కమ్యూనిటీ కిచెన్ ల పై 3 వారాల్లోగా ప్రణాళిక రూపొందించి కోర్టు కు అంద చెయ్యాలని సూచించింది. ఇది కేంద్రానికి చివరి అవకాశం అని .ఆకలి చావులు శాశ్వతంగా నిర్మూలనకు దేశ వ్యాప్త ప్రణాళిక వుండాలని సుప్రీమ్ కోర్టు స్పష్టం చేసింది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం తీసుకోవాలని సిజేఐ నేతృత్వంలో జస్టిస్ బోప్పన్న హిమాకొహిలి తో కూడిన త్రిసభ్య ధర్మాసనం అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కు సూచించింది. ఆకలితో అల్లాడుతున్న ప్రజలు నివసించే ప్రాంతాలు గుర్తించి వారి కి సకాలములో ఆహార ధాన్యాలు అందించాలని ఆకలితో ఎవ్వరూ చనిపోకూడదని సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ ఏస్ వి రమణ అభిప్రాయపడ్డారు. ఎన్నికల వేళ కమ్యూనిటీ కిచెన్లను ప్రకటించిన కేంద్రం కార్యాచరణకు ఉపక్రమించాలని ఆకలిని ఎదుర్కోవడానికి జాతీయస్థాయిలో మోడల్ స్కీమ్ ఏరుపాటు చెయ్యాలని సూచించింది. మంగళ వారంనాటి విచారణ సందర్భంగా ప్రధాన న్యాయ మూర్తీ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలో ధర్మాసనం ప్రభుత్వాల తీరు పైతీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అమలు చెయ్యాలి. ఆహారభద్రత అంటే బియ్యం గోధుమలు ఇవ్వడంకాదు. దారిద్ర్యరేఖకు కింద.వున్నవారికి పౌష్టికాహారం అందించడం.అప్పుడే పేద వర్గాలలో ఆహార భద్రతపరుపడుతుంది. ఆహార వ్యవసాయ సంస్థ ప్రకారం ప్రజలు ఆరోగ్య దాయక జీవితాన్ని పొందేందుకు అవసరమైన తగినంత సురక్షిత పౌష్టికాహారం ప్రజలందరికీ అందించాలి.అన్ని కాలాల్లో ఆర్థికంగా భౌతికంగా అందుబాటులో ఉంచడముతో పాటుప్రతి వ్యక్తి సురక్షితమైన పౌష్టికాహారాన్నీ కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత కలిగి వుండాలి. శరీరానికి తోడ్పడే మాంసకృతులు విటమీన్స్ మినరల్స్ వంటి పౌష్టికాహారం అందరూ పొందాలి. నేటికి దేశ జనాభాలో 14 శాతం అల్పపౌష్టికాహారం తో బాధపడుతున్నారు. 15__45 వయసులో వున్న మహిళలు 34-7 శాతం రక్త హినతతో బాధపడుతున్నారు. గర్భిణీల్లో రక్త హీనత తక్కువ బరువుతో శిశుజననాలుపౌష్టికాహార సంక్షోభానికి సంకేతాలు అని ప్రముఖ ఆర్థిక వేత్త "జీన్ డ్రేజ్" అభిప్రాయపడ్డారు.

.పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించాలి.

ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారాపేదలకు ఆహార ధాన్యాలు సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలి. అంగన్వాడీ పిల్లలకు పోషకాహారం సరఫరా చేయాలి .అణగారిన వర్గాల కు గిరిజనుల కు మురికి వాడల్లో నివసించే వారికి ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారా ఆహార ధాన్యాలు అందజేయాలి.

ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలు విస్త రించాలి కొద్ది మందికిమాత్రమే జీవనోపాధి గౌరవప్రదమైన జీవితం అవకాశాలు వుండడం సరైంది కాదు. ఉపాధి ఉత్పత్తి ఉత్పాదకత ఆదాయ సృష్టి జరగాలి. జీవనోపాధి ఆహారభద్రత కలిపించాలి. జాతీయ ఉత్పత్తిపంపిణీ పథకం అమలుకుప్రభుత్వం చర్యలు తీసుకోవాలి .ఆహారాన్ని వృథా చేయకుండా ఆకలితో ఉన్న వారిని గుర్తించి వారికి ఆహారం అందించాలి. పేదలకు పోషకాహారం ఆరోగ్య సేవలు ఉచిత విద్యా అందించాలి .

ఆహార భద్రత చట్టాలను సమర్థవంతంగా అమలు చెయ్యాలి. పాలనలో పారదర్శకత జవాబుదారీతనం బలోపేతం కావాలి .సుపరిపాలన పేదల ముంగిట్లోకి అందించాలి.సామాజిక భద్రతకు తగిన వ్యవస్థలు అమలులో ఉన్న అణగారిన వర్గాలకు చెందిన వారికి సదుపాయాలు అందడం లేదు సామాజిక భద్రత పథకాలను సవ్యంగా అమలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు పట్టణ ప్రాంతాల్లో కమ్యూనిటీ కిచెన్స్ఏర్పాటు చేయడం గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారా ఆహార ధాన్యాలు అందజేయాలి అలాగే సెలవుల్లో కూడా మధ్యాహ్నం భోజనం చేయాలి

కలుషితమైన నీరు హానికరమైన బ్యాక్టీరియా వైరస్ల వల్ల అసురక్షిత ఆహారం ద్వారా దాదాపు 200 రకాల కంటే ఎక్కువ రోగాలు వస్తున్నాయి. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 600 మిలియన్ల ( ,60 కోట్లు) మంది ఆహార సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారు. కలుషిత ఆహారం వల్ల ప్రతి ఏటా 420000 మంది మరణించగా అందులో 5 సంవత్సరాలలోపు పిల్లలు ఒక లక్ష ఇరవై ఐదు వేల మంది ఉన్నారు .

కోల్పోతున్న ఉత్పాదకత

కలుషిత ఆహారం వల్ల తక్కువ మధ్య తరగతి ఆదాయం కలిగిన దేశాలు95 బిలియన్ డాలర్ల ఉత్పాదకతను కోల్పోతున్నాయి. భారతదేశంలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అతారిటీఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కల్తీ ఆహారం పట్ల సురక్షిత ఆహార నియమాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి.

జాతీయ స్థాయి చర్చలు. వనరుల సమాన పంపిణీపై జాతీయ స్థాయిలో చర్చలు జరగాలి.ప్రభుత్వ పాలకులు పాలనా యంత్రాంగం రాజకీయ పార్టీలు చేయవలసింది ఆకలిచావుల మీద చర్చించకుండా ఆకలిని తీర్చే ప్రణాళికలతో పోటీ పడాలి.చర్చలతో కాలాన్ని వృథా చేయొద్దు .పేదలకుఉచితఆరోగ్య సేవలు అందించాలి.ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం ప్రజలకు అందుబాటులో ప్రజా పంపిణీవ్యవస్థను పటిష్టం చెయ్యాలి.

అందరికీ ఆరోగ్యం ఉచిత విద్య ఉపాధి కల్పన స్వయం ఉపాధి అవకాశాలను విస్తృత పరచాలి.

వ్యవసాయ రంగంలో స్వావలంభన

గ్రామీణాభివృద్ధి చిన్న లఘు పరిశ్రమల స్థాపన అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చెయ్యాలి. ఉపాధి హామీ పథకం అమలు చేయడం మౌలిక సదుపాయాలు కల్పన ఆదాయ సృష్టి జీవన ప్రమాణాలపెరుగుదలతో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి వృద్ది అభివృద్ధి తో జాతియాదయ అభివృద్ధికి దోహదపడే సూక్ష్మ.స్థూల విధానాలు ఆర్థిక ప్రణాళికల అమలుతో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాలలో ఆత్మనిర్బరత కేంద్ర బిందువుగ ఆహార భద్రత వ్యవస్థ పరిపుష్టికి దీర్ఘకాలిక కార్యాచరణ వ్యూహాలతో బహుముఖ చర్యలతో ఆకలి చావులు లేని స్వయం స్వమృద్ధ భారత్ ఆవిర్భానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

# నాటిన మొక్క మహా వృక్షమైన వేళ



**జనసైన్యం సిటి**

నాలుగు సంవత్సరాల క్రితం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మేయర్ గా ఉన్నప్పుడు వెంకటేశ్వర కాలనీ కి వెళ్ళినప్పుడు నాటిన బాదం మొక్క, నేడు ఏపుగా పెరిగి మహా వృక్షంగా మారడం పట్ల కాలనీవాసులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజు అదే కాలనీకి వెళ్లిన సందర్భంగా, స్థానిక కాలనీ వాసులు ఆయనను ఆప్యాయంగా ఆపి, గతంలో యాదగిరి సునీల్ రావు నాటిన మొక్క ఏ విధంగా వృక్షంగా మారిందో చూపించారు. ఒక చిన్న మొక్కను ఎంతో బాధ్యతగా కాపాడి, సంరక్షించిన కాలనీ వాసుల పర్యావరణ స్పృహను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణ పట్ల స్థానికులు చూపుతున్న శ్రద్ధ అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. అనంతరం, ఏపుగా పెరిగిన ఆ బాదం చెట్టు వద్ద కాలనీ వాసులతో కలిసి ఆయన ఉత్సాహంగా ఫోటో దిగారు.


## భారత సైన్యంలో 'అగ్నివీర్'లుగా ఎంపికైన కరీంనగర్ యువకులకు ఘన సన్మానం




**జనసైన్యం సిటి**

ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరంలో 'ఫిట్నెస్ ఫ్రీక్స్' (Fitness Freaks) ఆధ్వర్యంలో భారత సైన్యంలో 'అగ్నివీర్'లుగా ఎంపికైన స్థానిక యువకులను సన్మానించే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ రక్షణ కోసం సైన్యంలో అడుగుపెడుతున్న యువకులను మరియు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అగ్నివీరులుగా ఎంపికైన యువకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి జ్ఞాపికలను (Mementos) అందజేశారు. యువత క్రమశిక్షణతో, అంకితభావంతో దేశ సేవలో భాగస్వామ్యం కావడం కరీంనగర్ ప్రాంతానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,ఫిట్నెస్ ఫ్రీక్స్ నిర్వాహకులు సురేష్, ఎంపికైన యువకుల తల్లిదండ్రులు,స్థానిక యువకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏఐ వీడియోతో బడిబాట ప్రచారంలో వినూత్న ప్రయత్నం



**జనసైన్యం సిటి**

బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు హిందీ ఉపాధ్యాయుడు షరీఫ్ అహ్మద్ రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత ప్రచార వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలు, విద్యార్థులకు అందుతున్న ఉచిత సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి ఈ వీడియోలో ఆకర్షణీయంగా వివరించారు. ఈ వీడియోను ఉపయోగించి గ్రామాల్లో వాడవాడలా, ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా వీడియోను రూపొందించిన షరీఫ్ అహ్మద్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం ఉమారాణి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, చక్రాధర్, సయ్యద్ షఫీక్, శ్రీనివాస రెడ్డి, లలిత, నందివర్ధనులు, అలాగే గ్రామస్తులు అభినందించారు. విద్యా ప్రచారానికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం మరింత మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




# భారత్ - బర్మా సరిహద్దులను దాటి సాగిన సంబంధాలు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్




భారత్‌కు తూర్పు ద్వారంగా, ఆగ్నేయాసియాకు ప్రవేశ మార్గంగా నిలిచిన బర్మా (ప్రస్తుతం మయన్మార్)తో భారతదేశానికి ఉన్న సంబంధాలు కేవలం దౌత్యపరమైనవే కావు. చరిత్ర, సంస్కృతి, మతం, వాణిజ్యం, భద్రత, ప్రజల జీవన విధానాలతో ముడిపడిన బహుముఖ సంబంధాలు ఇవి. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ అనుబంధం నేటి అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రాచీన కాలం నుంచే భారతీయ సంస్కృతి బర్మాపై గాఢ ప్రభావం చూపింది. ముఖ్యంగా బౌద్ధమతం వ్యాప్తి ద్వారా రెండు ప్రాంతాల మధ్య సాంస్కృతిక సంబంధాలు బలపడ్డాయి. బర్మాలోని అనేక దేవాలయాలు, శిల్పకళ, సాహిత్యం, సంప్రదాయాల్లో భారతీయ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. బౌద్ధ ధర్మాన్ని అనుసరించే ప్రజల్లో భారతదేశం పట్ల ప్రత్యేక గౌరవం ఇప్పటికీ కొనసాగుతోంది. గౌతమ బుద్ధుని జన్మభూమి భారత ఉపఖండమే కావడం ఈ అనుబంధానికి మరింత బలం చేకూర్చింది. బ్రిటిష్ పాలన కాలంలో బర్మా చాలా కాలం వరకు బ్రిటిష్ ఇండియాలో భాగంగా ఉండేది. 1937లో బర్మాను భారతదేశం నుంచి పరిపాలనా పరంగా వేరు చేశారు. ఈ కాలంలో వేలాది మంది భారతీయులు బర్మాకు వలస వెళ్లి అక్కడ వ్యాపారాలు, ఉద్యోగాలు చేసేవారు. ఫలితంగా రెండు దేశాల ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సంబంధాలు ఏర్పడ్డాయి. అయితే రెండో ప్రపంచ యుద్ధం, తరువాతి రాజకీయ పరిణామాల కారణంగా ఈ సంబంధాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. 1948లో బర్మా స్వాతంత్ర్యం పొందిన తర్వాత భారత్ వెంటనే దానిని గుర్తించి స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించింది. కోల్డ్ వార్ సమయంలో రెండు దేశాలు తటస్థ విధానాలకు ప్రాధాన్యత ఇచ్చాయి. అయితే బర్మాలో సైనిక పాలన బలపడటం, ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేత కారణంగా కొంతకాలం ఇరు దేశాల మధ్య సంబంధాలు సంక్లిష్టంగా మారాయి. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న భారత్, ఒకవైపు ప్రజాస్వామ్య ఉద్యమాలకు మద్దతు తెలుపుతూనే మరోవైపు భౌగోళిక, వ్యూహాత్మక ప్రయోజనాల దృష్ట్యా బర్మా ప్రభుత్వంతో సంబంధాలను కొనసాగించింది.

ప్రస్తుతం భారత్ - బర్మా సంబంధాల్లో భద్రతా అంశం అత్యంత కీలకమైనది. రెండు దేశాల మధ్య సుమారు 1,600 కిలోమీటర్లకు పైగా భూసరిహద్దు ఉంది. ఈ సరిహద్దు భారత ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం ప్రాంతాల మీదుగా విస్తరించింది. ఈ ప్రాంతాల్లో తిరుగుబాటు గ్రూపులు, అక్రమ రవాణా, ఆయుధాల చలామణి వంటి సమస్యలు రెండు దేశాలకు సవాలుగా మారాయి. అందువల్ల సరిహద్దు భద్రత విషయంలో భారత్, బర్మా పరస్పర సహకారాన్ని కోరుకుంటున్నాయి. భారత్ అమలు చేస్తున్న "యాక్ట్ ఈస్ట్ పాలసీ"లో బర్మాకు ప్రత్యేక స్థానం ఉంది. ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య, రవాణా, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయాలంటే బర్మా కీలక వారధిగా పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో కలాదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ప్రాజెక్టు, ఇండియా--మయన్మార్--థాయిలాండ్ హైవే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇవి పూర్తిగా అమలులోకి వస్తే భారత ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కొత్త అవకాశాలు లభిస్తాయి.

ఆర్థిక రంగంలో కూడా రెండు దేశాల మధ్య సహకారం పెరుగుతోంది. వ్యవసాయం, ఇంధనం, మౌలిక సదుపాయాలు, సమాచార సాంకేతిక రంగాల్లో భారత పెట్టుబడులు పెరుగుతున్నాయి. సహజ వాయువు నిల్వలు ఉన్న బర్మా, భారత ఇంధన భద్రతకు ఉపయోగపడే దేశంగా పరిగణించబడుతోంది. అదే సమయంలో భారత ఔషధాలు, విద్యా సేవలు, సాంకేతిక పరిజ్ఞానానికి బర్మాలో మంచి డిమాండ్ ఉంది. అయితే ఇరు దేశాల మధ్య సవాళ్లు కూడా లేకపోలేదు. 2021లో బర్మాలో జరిగిన సైనిక తిరుగుబాటు తర్వాత అక్కడ రాజకీయ అస్థిరత మరింత పెరిగింది. సైన్యం, ప్రజాస్వామ్య వర్గాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. దీనివల్ల వేలాది మంది శరణార్థులు భారత సరిహద్దు రాష్ట్రాలకు చేరుకున్నారు. మానవతా దృక్పథం, భద్రతా అవసరాల మధ్య సమతుల్యత పాటించడం భారత్‌కు ఒక క్లిష్టమైన సవాలుగా మారింది. అంతేకాకుండా, బర్మాలో చైనా ప్రభావం పెరుగుతుండటం కూడా భారత వ్యూహాత్మక ఆందోళనల్లో ఒకటి. నౌకాశ్రయాలు, రహదారులు, ఇంధన ప్రాజెక్టుల ద్వారా చైనా తన ఉనికిని విస్తరిస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా భారత్ తన అభివృద్ధి ప్రాజెక్టులు, దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తోంది. మొత్తంగా చూస్తే, భారత్ - బర్మా సంబంధాలు కేవలం రెండు పొరుగు దేశాల మధ్య ఉన్న సంబంధం మాత్రమే కావు. అవి చరిత్ర, సంస్కృతి, భద్రత, ఆర్థికాభివృద్ధి, అంతర్జాతీయ వ్యూహాల సమ్మేళనం. భవిష్యత్తులో ఆగ్నేయాసియాలో భారత ప్రభావం ఎంత మేర పెరుగుతుందో అనేది చాలా వరకు బర్మాతో ఏర్పడే సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. పరస్పర గౌరవం, స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాలతో ఈ సంబంధాలు మరింత బలపడితే, రెండు దేశాలకే కాకుండా మొత్తం ప్రాంతీయ శాంతి, అభివృద్ధికి కూడా అది ఉపయోగకరంగా మారుతుంది.

# ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ కు సాన్వి డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు






**జనసైన్యం సిటి**

కరీంనగర్ రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ మాట్లాడుతూ గత ఫిబ్రవరి లో వరంగల్లో జరిగిన ఆర్మీ ఓపెన్ ర్యాలీలో పాల్గొని మే 31వ తేదినా ప్రకటించిన ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల నుండి ఆర్మీ వివిధ ట్రేడ్ లలో మొత్తం 56మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారని తెలియజేసారు. మా కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఇంటర్మీడియట్లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు, ఎంసెట్, ఐఐటీ పోటీ పరీక్షల్లోకూడా మంచి ర్యాంక్ లు సాధించారని, పెద్ద మొత్తంలో డిఫెన్స్ ఉద్యోగాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మునిందర్,ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు




Hello... SULTANABAD
Now Neha Concept High School
Under the management of
Siddartha
GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Narsaiahpalli, Mndl: SULTANABAD, Peddapalli District
90633 69083
30 YEARS OF EXCELLENCE SIDDARTHA
ADMISSIONS OPEN
2026 - 27
Day & Residential
Sripal Reddy Dasari
Chairman
K.VISHWAKSEN
TELANGANA STATE
6th RANK
TOP SSC MARKS
592 /600
KARIMNAGAR DISTRICT
1st RANK
TOTAL STRENTH - 452
ABOVE 570 MARKS - 31
ABOVE 550 MARKS - 122
ABOVE 500 MARKS - 306
30 YEARS OF EXPERIENCE
ACADEMIC EXCELLENCE
IIT FOUNDATION
TRANSPORT
RESIDENTIAL
BHAGATHNAGAR 92906 69083
MANKAMMATHOTA 9205 69083
CHOPPADANDI 91778 69083
VIDYANAGAR 99128 69083
IVY CBSE HIGH SCHOOL 90946 12222